

నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి రాజశేఖర్ నామినేషన్

- కాకినాడ నుంచి ఏలూరు టీడీపీ కార్యాలయం వరకు కార్ల ర్యాలీ
- కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు



పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్

కాకినాడసిటీ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ఈనెల 10న ఏలూరు కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేయనున్నారు. సోమవారం ఉదయం 7గంటలకు కాకినాడలోని టీడీపీ జిల్లా కార్యాలయంనుంచి కార్ల ర్యా లీగా బయలుదేరనున్నారు. ఉదయం 7.30 గంటలకు రామచంద్రపురం, 8.15గంటలకు మండపేట, 8.45గంటలకు రావులపాలెం, 9.10 గంటలకు తణుకు, 9.30 గంటలకు తాడేపల్లిగూడెం, 9.45గంటలకు ఉంగుటూరు, 10 గంటలకు ఏలూరు టీడీపీ కార్యాలయానికి అక్కడినుంచి ఏలూరు కలెక్టరేట్‌కు ఉదయం 11 గంటలకు చేరుకుని నామినేషన్ దాఖలు చేయనున్నా రు. ర్యాలీకి కూటమి నేతలు సన్నాహాలు చేశారు.



ఆత్రేయపురం,(ఆంధ్రజ్యోతి):

వరిలో ఆయిల్‌పామ్

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వరిలో అంతర పంటగా ఆయిల్‌పామ్ సాగుకు రైతులు సమాయత్తమయ్యారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌పామ్ రీసెర్చ్ పెదవేగి నివేదిక ప్రకారం ఉద్యానశాఖ జిల్లాలోని 11 మండలాల్లో ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలమైనవిగా నోటిఫైడ్ చేశారు. ఈ మేరకు రైతులు సాగుకు ఉపక్రమిస్తున్నారు. ఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లో వరిలో ఆయిల్‌ఫామ్ సాగుకు రైతులు శ్రీకారం చుట్టారు.

అంతర పంటగా పామాయిల్
శాస్త్రవేత్తల అనుమతి
ఆసక్తి చూపుతున్న రైతులు

మెట్టకు పరిమితమైన సాగు

ఆయిల్‌పామ్ సాగు ఇప్పటివరకు మెట్ట ప్రాంతంలో సాగు చేసేవారు. కోనసీమ ప్రాంతంలో ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ఆసక్తి చూపలేదు. ఈ నేపథ్యంలో ఉద్యానవన శాఖాధికారులు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పించారు. జాతీయ ఆయిల్‌పామ్ సంస్థ ప్రభుత్వంతో చర్చించి కోనసీమలో ఆయిల్‌పామ్ సాగుకోసం ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసి ఉద్యానశాఖ ఆధ్వర్యంలో వరిపొలాల్లో మొక్కలు నాటించారు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఆయిల్‌పామ్ సాగుకు అనువైన వాతావరణం విషయంలో నిపుణులు, శాస్త్రవేత్తల కమిటీ మెట్ట ప్రాంతాన్ని ప్రతిపాదించింది. అనంతరం జరిగిన సర్వేలో తూర్పు, కోనసీమ జిల్లాలోని డెల్టా ప్రాంతాలు అనువైనవిగా గుర్తించారు.


రాయితీలు అందిస్తున్నాం

ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ సాగు రైతులకు 143 మొక్కలు హెక్టారుకు రాయితీలో అందిస్తున్నాం. ఒక హెక్టారు ఏడాదికి 5200 చొప్పున 4 నాలుగు సంవత్సరాలు అందిస్తాం. ఆయిల్‌పామ్ నాటిన తర్వాత ఎరువుల రాయితీ ఏడాదికి హెక్టారుకు రూ.5200 చొప్పున నాలుగేళ్ల పాటు అందిస్తాం.

- జి. కోటేశ్వరరావు, ఉద్యానశాఖాధికారి, కొత్తపేట

సాగు విధానం ఇలా..

మొక్క చుట్టూ ఒకటిన్నర నుంచి రెండు అడుగుల కైవారం వరకు మట్టి దిమ్మలు ఏర్పాటు చేయాలి. దానిలో మొక్కను సజావుగా పెంచుకోవచ్చు. తద్వారా నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి లభిస్తుంది. తద్వారా వరిసాగుకు విరామం ప్రకటించి వార్షిక పంటలైన కోకో, మిరియాలు, పిప్పర్ తదితర పంటలు సాగుచేయవచ్చు. జిల్లాలో వరి పంట అధికంగా ఉండటంతో ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. వరి ప్రత్యామ్నాయ పంటల కోసం రైతులు ఎదురుచూస్తున్న తరుణంలో వరిలో ఆయిల్‌పామ్ సాగు చేయవచ్చునని, శ్రద్ధ వహిస్తే మూడేళ్లకే పంట చేతికి వచ్చి 30 ఏళ్ల పాటు రైతులకు ఆదాయం లభిస్తుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ టన్ను ధర రూ.23,300 ఉద్యానశాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ రైతులకు రాయితీ సదుపాయం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్వసాయి ఇడిబుల్ ఆయిల్ సంస్థ రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయిల్‌పామ్ సాగు నిర్వహించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 60 ఎకరాలలో రైతులు వరిలో ఆయిల్‌పామ్ సాగు చేపడుతున్నారు.





'అంతర్వేది' స్వామివారికి

అన్న పర్వత మహా నివేదన

వైభవంగా గ్రామోత్సవాలు

వార్త..7లో



మాట్లాడుతున్న ఎస్టీయూ జిల్లాశాఖ అధ్యక్షుడు దొరబాబు

సమగ్రశిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

జిల్లా స్థాయి సమావేశంలో వక్తలు

అమలాపురం రూరల్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పదిహేడేళ్లుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పార్ట్‌టైమ్ ఉద్యోగుల జిల్లాస్థాయి విస్తృత సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. జేఏసీ జిల్లాశాఖ అధ్యక్షుడు సీహెచ్ వెంకన్నబాబు అధ్యక్షతన ఆదివారం అమలాపురం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశానికి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావుతో పాటు రాష్ట్ర జేఏసీ అధ్యక్షుడు ఎ.కాంతారావు, రాష్ట్ర యూనియన్ ప్రతినిధి ఏవీ నాగేశ్వరరావు, ఎస్టీయూ జిల్లాశాఖ అధ్యక్షుడు పోతంశెట్టి దొరబాబు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెంకే వెంకటేశ్వరరావులు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో సమగ్రశిక్షలో 26 వేల మంది పనిచేస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎమ్మెల్సీ ఐవీ ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో 22 రోజుల పాటు సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగితే అప్పట్లో ప్రభుత్వం ఒప్పందం చేసుకుని ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమ్మె కాలపు జీతం కింద రూ.35 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. కృత్రిమ నిబంధనలతో కూడిన జీవో నంబరు 2ను సవరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయడంతో పాటు ఖాళీ అయిన అవుట్ సోర్సింగ్ పోస్టుల నియామకాలకు ప్రభుత్వమే నిర్వహించాలని, ఏజెన్సీలకు ఇవ్వరాదని తీర్మానించారు. ప్రధానంగా సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లాశాఖ ప్రతినిధులు గుదే దుర్గాప్రసాద్, నూకల బలరామ్, జిల్లా కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, నూకపెయ్యి గంగాధర్, రాయుడు రమాదేవి, గౌతమ్‌ప్రసాద్, అయితాబత్తుల శ్రీనివాస్, ఎన్.రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం, పోలిశెట్టి నరసింహచంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

హాజరైన భక్తులు





మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

మూడు వేల మంది భక్తులతో వైభవంగా పారాయణం

అంతర్వేదిలో భారీ ఆధ్యాత్మిక కార్యక్రమం
ఉభయగోదావరి జిల్లాల నుంచి తరలి వచ్చిన భక్తులు

అంతర్వేది, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది పుణ్యక్షేత్రంలో స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఛైర్మన్ దిరిశాల బాలాజీ ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, లలితా సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సుమారు 3వేల మంది మహిళా భక్తులు లలితా సహస్రనామ పారాయణం చేశారు. తొలుత రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ జ్యోతి ప్రజ్వలనచేసి లలితా సహస్రనామ పారాయణాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వరప్రసాద్ మాట్లాడుతూ స్వామివారి తీర్థ మహోత్సవాలు ఎంతటి ఆధ్యాత్మిక భావన కలిగిస్తాయో ఈ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తులకు మరింత ఆధ్యాత్మిక శక్తిని స్వామి ప్రసాదించాలని, ఈ లలితా సహస్రనామ పారాయణాలు చేపట్టినట్టు తెలిపారు. కల్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన ఈ లలితా సహస్ర నామ పారాయణానికి రాజోలు నియోజకవర్గం నుంచే కాకుండా ఉభయ గోదావరి జిల్లాల నుంచి కూడా మహిళలు రావడం, వారికి రవాణా సౌకర్యం కల్పించి స్వామివారి ఉత్సవాల్లో వారిని భాగస్వామ్యం చేసిన సేవా కమిటీని అభినందించారు. అలాగే స్వామివారి రథం ఆగిన పదహారు స్తంభాల మండపం మురళీ కోలాటం నిర్వహించారు. లలిత, విష్ణు సహస్ర పారాయణాలతో పాటు పలు ఆధ్యాత్మిక భక్తి గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, ఉత్సవ సేవా కమిటీ ఛైర్మన్ దిరిశాల బాలాజీ, ముప్పర్తి నాని, గుబ్బల ఫణికుమార్, బైరా నాగరాజు, ముప్పర్తి సుబ్బారావు, కడలి వెంకటరత్నం, పోతురాజు శ్రీవెంకటకృష్ణ, ఈవో బి.వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, కూటమి శ్రేణులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చాకలి సర్కిల్ సమీపాన, పాత పద్ర రోడ్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.
బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణసదుపాయం ("సదుపాయం")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో ఫిబ్రవరి 20, 2025న, తనఖా వేయబడిన బంగారు ఆభరణములను మేము ఇ-వేలం నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్పు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: అద్దంకి	
068762018862	[illegible]
శాఖ పేరు: అమలాపురం	
735962000526	పులసరి శంకర్ రావు
శాఖ పేరు: అనకాపల్లి	
053562016734	ఉప్పలశెట్టి కుమార్
శాఖ పేరు: అనంతపురం	
043962017760	నేరుగంటి లలిత
శాఖ పేరు: అనంతపూర్- రామ్‌నగర్	
355162003722	[illegible]
శాఖ పేరు: బాపులపాడు-హనుమాన్ జంక్షన్	
412862002872	లాఖమూరి శ్రీకాంత్
శాఖ పేరు: భీమవరం	
070462004178	పేరిచెర్ల అనంతలక్ష్మి
శాఖ పేరు: కడప	
067462011952	బత్తిన హరిబాబు
067462014013	బి.వెంకటలక్ష్మి
శాఖ పేరు: దర్శి	
782962000376	గజ్జపాటి చిన అబ్బాస్
782962000379	యర్రగొండ వెంకటేష్
శాఖ పేరు: [illegible]	
794962000358	[illegible]
శాఖ పేరు: [illegible]	
069262009385	[illegible]
శాఖ పేరు: కదిరి	
395462004066	జాలిపిగారి శ్రీనివాసులు
శాఖ పేరు: కాకినాడ-సర్పవరం	
247762001833	మంతెన వెంకట కృష్ణం రాజు
247762001835	బొల్లంగి సాంబ సతీష్
శాఖ పేరు: [illegible]	
307662000219	నంగిశెట్టి కృష్ణారావు
307662000560	దాట్ల సురేంద్ర కుమార్
శాఖ పేరు: [illegible]	
069762022620	[illegible]

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
069862016582	శ్రీనివాసులు బోలిశెట్టి
069862017823	[illegible]
069862017885	[illegible]
069862018361	[illegible]
069862018370	[illegible]
శాఖ పేరు: [illegible]	
752462001104	షేక్ అబ్దుల్ మాలిక్
శాఖ పేరు: [illegible]	
752462001109	షేక్ అబ్దుల్ మాలిక్
శాఖ పేరు: కర్నూలు	
027962019684	[illegible]
శాఖ పేరు: [illegible]	
325362002096	చిలక రాజ్య లక్ష్మి
శాఖ పేరు: నంద్యాల	
068862013347	ఎస్ శ్రీకాంత రెడ్డి
శాఖ పేరు: నెల్లూరు	
631062020803	[illegible]
శాఖ పేరు: నెల్లూరు- స్టోన్‌హౌస్ పేట	
789062000046	వెంకటేశ్వరరావు వి
789062000054	వెంకటేశ్వరరావు వి
శాఖ పేరు: ఒంగోలు	
131362008176	సాయికృష్ణ అద్దాల
131362008678	సాయికృష్ణ అద్దాల
శాఖ పేరు: [illegible]	
069962007284	[illegible]
శాఖ పేరు: పార్వతీపురం	
070162016636	[illegible]
శాఖ పేరు: [illegible]	
236862002063	చెన్నుపాటి గోపీచంద్
శాఖ పేరు: ప్రొద్దుటూరు	
067562010694	బోయిని చంద్ర శేఖర్
శాఖ పేరు: [illegible]	
377162003246	[illegible]
శాఖ పేరు: రైల్వే కోడూరు	
430605002695	హేమంత్ కుమార్ రెడ్డి మలిరెడ్డి
430605002823	హేమంత్ కుమార్ రెడ్డి మలిరెడ్డి
శాఖ పేరు: రాజాం	
378062003722	[illegible]

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: [illegible]	
406562001552	[illegible]
శాఖ పేరు: [illegible]	
744062000562	[illegible]
శాఖ పేరు: రావులపాలెం, ఆంధ్రప్రదేశ్	
362805000855	[illegible]
శాఖ పేరు: రాయచోటి	
395762004233	[illegible]
శాఖ పేరు: రేపల్లె	
400162004198	బొద్దు శివసుబ్రహ్మణ్యం ఎం
శాఖ పేరు: శ్రీకాళహస్తి	
375862002466	[illegible]
శాఖ పేరు: [illegible]	
253062001704	దుబాకుల రత్న కుమారి
శాఖ పేరు: తాడిపత్రి	
284762000778	[illegible]
శాఖ పేరు: తిరుపతి- బైపాస్ రోడ్	
253705003652	టీవీఎస్ హేమంత్ కుమార్
253705003623	[illegible]
శాఖ పేరు: విజయవాడ-భవానీపురం	
773905000247	యల్లంపల్లి బాలాజీ
శాఖ పేరు: విజయవాడ-ఏలూరు రోడ్	
180362002749	ప్రసాద్ పొన్నెకంటి
శాఖ పేరు: విశాఖపట్నం- ఆటోనగర్	
443762000082	పెదబండి భాను నాగ సాయి
శాఖ పేరు: విశాఖపట్నం-మధురవాడ	
240562001419	[illegible]
శాఖ పేరు: [illegible]	
092062010694	శంకర్ లాల్ చౌదరి
092062015819	[illegible]
శాఖ పేరు: [illegible]	
069162022839	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462001182	కుర్ర భీమరాయుడు
222462001154	కుర్ర భీమరాయుడు

తేదీ: 10.02.2025
ప్రదేశం : అనంతపురము, శ్రీసత్యసాయి, తిరుపతి, చిత్తూరు, తూర్పుగోదావరి, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, కర్నూల్, నంద్యాల, విశాఖపట్నం, అనకాపల్లి, బాపట్ల, గుంటూరు, పల్నాడు, కృష్ణ, ఎన్‌టిఆర్, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, పార్వతీపురం మన్యం, అన్నమయ్య, వైఎస్ఆర్, ఆత్మకూరు, గద్వాల్, కరీంనగర్, మహబూబ్‌నగర్

సం/- అధీకృత అధికారి,
ICICI బ్యాంక్ లిమిటెడ్ తరఫున

మద్యం షాపుల లాటరీ వాయిదా

అమలాపురం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గీత కులాలకు సంబంధించి 13 మద్యం షాపుల ఏర్పాటు కోసం దరఖాస్తులను స్వీకరించామని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్కేవీడీ ప్రసాద్ తెలిపారు. ఒకషాపు గౌడ కులస్తులకు మిగిలిన 12 షాపులు శెట్టిబలిజ సామాజికవర్గానికి కేటాయించి దరఖాస్తులను స్వీకరించామన్నారు. స్వీకరించిన దరఖాస్తులను ముందుగా నిర్ణయించిన ప్రకారం 10వ తేదీ ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ ప్రాంగణంలోని గోదావరి భవన్‌లో లాటరీ పద్ధతిలో ఎంపిక చేయాల్సి ఉంది. అయితే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వల్ల లాటరీ విధానాన్ని వాయిదా వేశామని, త్వరలోనే ఎప్పుడు లాటరీ తీసేదీ తెలియచేస్తామని ప్రసాద్ తెలిపారు.



ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ మిత్రులారా...

నేను మీ పేరాబత్తుల రాజశేఖరం.. మీలో ఒకడిని..

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. మీ అందరి ఆశీస్సులతో ఈ రోజు అనగా ఫిబ్రవరి 10న సోమవారం ఉదయం 11. గం.లకు ఏలూరు కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్నాను. కావున మీరందరూ కార్యక్రమానికి రావలసిందిగా మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. జరగబోయే ఎన్నికల్లో కూటమి పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపించేలా మీ అందరి సంపూర్ణ మద్దతు ఉండాలని అభ్యర్థిస్తున్నాను. నన్ను విజేతగా నిలబెట్టి మీ తోడుగా ఉండేలా ప్రోత్సహించాలని కోరుతున్నాను.

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల
"తెలుగుదేశం-జనసేన-బిజెపి" కూటమి
బలపరచిన గ్రాడ్యుయేట్ MLC అభ్యర్థి
శ్రీ పేరాబత్తుల రాజశేఖరం గారిని
మీ ప్రథమ ప్రాధాన్యత ఓటు | అంకె వేసి అత్యధిక
మెజారిటీతో గెలిపించ ప్రార్థన.

ఓటు ఎలా వేయాలంటే

బ్యాలెట్ పేపర్‌పై శ్రీ పేరాబత్తుల రాజశేఖరం
ఎదురుగా గల గడిలో, పోలింగ్ స్టేషన్‌లో
ఇచ్చిన పెన్నుతో మాత్రమే | అంకె వేయవలెను.
ఇతర ఏ గుర్తులూ వేయరాదు.
గమనించ ప్రార్థన.

ఘనంగా లక్ష్మీనరసింహుడి గ్రామోత్సవం

● గజ వాహనంపై ఊరేగిన స్వామివారు

● పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు


అంతర్వేదిలో స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

అంతర్వేది, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని ఆలయంలో బారులు తీరారు. తొలుత పొలమూరి వారి వార్షిక అభిషేకం నిర్వహించారు. ఈ అభిషేకంలో పొలమూరి కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని విశేష పూజలు చేశారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు లక్కవరం వాస్తవ్యులు మంగెన నాగేశ్వరరావు వారిచే నిర్మితమైన గజ వాహనంపై స్వామివారిని ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి వెంట నారసింహ, గోవిందనామస్మరణ చేశారు. శృంగవరప్పాడు వాస్తవ్యులు రావివెంకట సత్యనారాయణ, శ్రీహరిరావు వారిచే పొన్నవాహనంపై స్వామివారి గ్రామోత్సవం రాత్రి ఎనిమిది గంటలకు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి హారతులు పట్టారు.

● అన్న పర్వత మహా నివేదన

కల్యాణోత్సవాల్లో భాగంగా స్వామివారికి ఆదివారం రాత్రి 7 గంటలకు అన్నపర్వత మహా నివేదన జరిపారు. తొలుత సాయంత్రం 5 గంటల నుంచి స్వామివారి దర్శనాలు నిలిపివేసి ఆలయాన్ని శుద్ధి చేశారు. అనంతరం పశ్చిమ గోదావరి జిల్లా పొలమూరుకు చెందిన కలిదిండి వంశీయులు క్వింటాల్ బియ్యంతో అన్నం వండించారు. స్వామివారి మూల విరాట్ ఎదుట ఉన్న గంట మండపంలో అన్నాన్ని రాశిగా పోశారు. రెండు రకాల కూరలు, పప్పు, పులుసు, పెరుగు, నెయ్యి, బూరెలతో స్వామివారికి మహానివేదన జరిపారు. ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు వింజమూరి రామరంగాచార్యులు, పాణింగపల్లి శ్రీనివాస కిరణ్, వేదపండితులు చింతా వెంకటశాస్త్రి, అర్చక స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరిగి భక్తులకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజాకలిదిండి కుమారరామగోపాల రాజాబహదూర్, పొలమూరు వంశీయులు, ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ, ఉత్సవ కమిటీ ఛైర్మన్ దిరిశాల బాలాజీ, పినిశెట్టి బుజ్జి, ముప్పర్తి నాని, గుబ్బల ఫణికుమార్, భైరా నాగరాజు, ఉండపల్లి అంజి, పోతురాజు శ్రీవెంకటకృష్ణ, వనమాలి మూలాస్వామి, వలవల రాంబాబు, పొలమూరి సత్రం నిర్వాహకులు, అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.


పొన్నవాహనంపై స్వామివారి గ్రామోత్సవం

● అంతర్వేదిలో నేడు..

స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారికి హనుమద్ వాహనంపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు పండిత సదస్యం, 7 గంటలకు సింహ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం జరగనున్నట్టు ఆలయ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ తెలిపారు.

'నాటిక కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం'


రావులపాలెంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు నాగమోహన్‌రెడ్డి, రూపశిల్పి వెంకటరెడ్డి

రావులపాలెం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): నాటిక కళాకారులను ప్రోత్సహించడమే లక్ష్యమని సీఆర్సీ అధ్యక్షుడు తాడి నాగమోహన్ రెడ్డి, రూపశిల్పి గొలుగూరి వెంకటరెడ్డి, కార్యదర్శి కర్రి అశోక్‌రెడ్డి అన్నారు. కోనసీమ జిల్లా రావులపాలెం సీఆర్సీ ఓల్డేజ్ హోమ్‌లో మీటింగ్ హాలులో ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఆర్సీ కాటన్ కళాపరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఉగాది నాటిక పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాదీ మార్చి 30, 31, ఏప్రిల్ 1వ తేదీన సీఆర్సీ ఉగాది నాటికపోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ పోటీలకు రాష్ట్రస్థాయి నుంచి ఏడునాటికలను ఎంపిక చేయ డం జరిగిందన్నారు. ఇందులో అమరావతి ఆర్ట్స్, గుంటూరి వారి చిగురుమేఘం, విశ్వశాంతి కల్చరల్ అసోషియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛ, మైత్రి కళానిలయం విజయవాడ వారి బ్రహ్మస్వరూపం, శ్రీసాయి ఆర్ట్స్ గొలకలూరు జనరల్ భోగిలు, మిత్ర క్రియేషన్స్ హైదరబాద్ వారి ఈ రహదారి కాదు, అరవింద ఆర్ట్స్ తాడేపల్లివారి విడాకాలు కావాలి, సహృదయ ద్రోణాదుల వారి వర్క్‌ఫ్రమ్ హోమ్ నాటికలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఉత్తమ నాటికలకు మొదటి బహుమతి రూ.లక్ష, రెండో బహుమతి రూ.75 వేలు మూడో బహుమతి రూ.50 వేలుగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో మల్లిడి అంజనీకుమార్‌రెడ్డి, త్రిమూర్తులు, చిర్ల కనికిరెడ్డి, సూర్య, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ క్రీడాకారుల ఎంపిక


పోటీలకు ఎంపికైన కాకినాడ జిల్లా క్రీడాకారులు

పిఠాపురం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రాష్ట్ర స్థాయి బాక్సింగ్ క్రీడాకారుల ఎంపిక జరిగింది. బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాక్సింగ్ పోటీలు నిర్వహించారు. ఇందులో సీనియర్ మహిళల బాక్సింగ్ జట్లను ఎంపిక చేశారు. కాకినాడ జిల్లాకు చెం దిన బాక్సర్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. నాలుగు విభాగాలకు గాను నలుగురు బాక్సర్లను రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. 48 కిలోల విభాగంలో కె.అక్షయ (తుని), 51 కిలోల విభాగంలో ఎం.రాజరాజేశ్వరీ (చిత్రాడ), 54 కిలోల విభాగంలో ఆర్‌జీ ఎన్ గంగాభవానీ(తుని), 80 ప్లస్ ఓపెన్ వెయిట్ కేటగిరిలో జే.ఐశ్వర్య సూర్య దీపిక (పిఠాపురం) కాకినాడ జిల్లా జట్టుకు ఎంపిక కాగా, వీరు ఈనెల 11,12వ తేదీల్లో విశాఖపట్టణంలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఉమెన్స్ బాక్సింగ్ పోటీల్లో పాల్గొంటారని బాక్సింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు.

కార్యక్రమంలో కౌన్సిలర్ రాయుడు శ్రీను, అసోసియేషన్ ప్రతినిధులు ఇమ్మిడిశెట్టి నాగేంద్రకుమార్, జి.శివప్రసాద్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుడి నిత్యాన్నదానానికి రూ.2 లక్షల విరాళం

అన్నవరం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అన్నవరం దేవస్థానంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి, గోసంరక్షణ ట్రస్ట్‌లకు ఆదివారం దేవస్థానం వ్రతపురోహిత సంఘం అధ్యక్షుడు చామర్తి కన్నబాబు, గుత్తిన శ్రీనివాస్ డ్యూటీ తరపున సత్యదేవ నిత్యాన్నదానానికి రూ.లక్ష, సత్యదేవ గోసంరక్షణ ట్రస్ట్‌కు మరో రూ. లక్ష విరాళంగా సమర్పించారు. ఈవో వీర్ల సుబ్బారావు, ఛైర్మన్ రోహిత్‌కు డ్యూటీసభ్యు లు అందజేశారు. వారిని ఈవో, ఛైర్మన్ అభి నందించారు. అల్లంరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాకినాడ జేఎన్టీయూకు
ఏపీ ఈఏపీసెట్ నిర్వహణ బాధ్యతలు

● ఛైర్మన్‌గా వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ, కన్వీనర్‌గా వీవీ సుబ్బారావు


ఛైర్మన్ వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ


కన్వీనర్ వీవీ సుబ్బారావు

జేఎన్టీయూకే, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక ఏపీఈఏపీ సెట్ 2025-26 ప్రవేశపరీక్ష నిర్వహణ బాధ్యతను కాకినాడ జేఎన్టీయూకు అప్పగించారు.ఇంజనీరింగ్, ఫార్మసీ, వ్యవసాయ, తదితర కీలక కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి పరీక్షల నిర్వహణ బాధ్యత తొమ్మిదోసారి దక్కింది. అయితే పరీక్ష నిర్వహణకు సంబంధించి జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఇప్పటి వరకు 2015 నుంచి 2019 వరకు కన్వీనర్‌గా ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు ఆధ్వర్యంలో ఐదుసార్లు ఏపీఈఏపీ సెట్‌ను నిర్వహించారు. అలాగే ప్రొఫెసర్ వి.రవీంద్ర కన్వీనర్‌గా 2021, 2022లో రెండుసార్లు, ప్రొఫెసర్ కె.వెంకటరెడ్డి ఆధ్వ ర్యంలో 2024లో ఒకసారి ఈ ప్రవేశపరీక్షను జేఎన్టీయూకే నిర్వహించింది. గత ఏడాది పలు కోర్సు ల్లో ప్రవేశాల కోసం అత్యధికంగా 3,46, 424 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడం విశేషం. ఈ సారి ఏపీఈఏపీసెట్ 2025-26 ఏడాదికి 9వ సారి వర్సిటీ పూర్వపు రిజిస్ట్రార్ వీవీసుబ్బారావును కన్వీనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన గతంలో పీజీ సెట్‌తో పాటు కాపు విద్యోన్నతి అర్హత పరీక్షలు, ఉమ్మడి ఏపీలో ఎంసెట్ యూసీఈకే కౌన్సిలింగ్ సెంటర్ సమన్వయకర్తగాను వ్యవహరించడంతోపాటు పలు ఉద్యోగ ప్రవేశపరీక్షలు నిర్వహించారు.

గరుడ వాహనంపై భీమేశ్వరుడి నగరోత్సవం


గరుడ వాహనంపై ఊరేగుతున్న స్వామివారు

ద్రాక్షారామ, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ద్రాక్షారామ భీమేశ్వర స్వామివారి కల్యాణమహోత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం స్వామివారికి గరుడ వాహనంపై నగరోత్సవాన్ని నిర్వహించారు. రాత్రి ఎనిమిది గంటలకు మేళతాళాలతో మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామివారు, చండికా సమేత సూరేశ్వరస్వామివారు, లక్ష్మీసమేత నారాయణస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో పోటీతత్వం ఉండాలి

● అవగాహన సదస్సులో తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ తిరుమలరావు



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఛైర్మన్ తిరుమలరావు

రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మానసికంగానే కాకుండా శారీరకంగా కూడా దృఢంగా ఉండేలా విద్యార్థులను తయారు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు.విశాఖ జిల్లా పాయకరావుపేట తిరుమల విద్యా సంస్థల ఆవరణలో ఆది వారం 10వ తరగతి పూర్తి చేస్తున్న విద్యా ర్థులు,వారి తల్లిదండ్రులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సుకు సుమారు 5 వేల మంది హాజరైనట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా జరిగే ఇంజనీరింగ్ (జేఈఈ మెయిన్స్ అండ్ అడ్వాన్స్), నీట్ పరీక్షలకు ఎంతో పోటీ ఉందన్నారు. ఆ ఒత్తిడిని తట్టుకుని నిలిచేలా పిల్లలను సన్నద్ధం చేసి నప్పుడే వారు వృద్ధిలోకి వస్తారన్నారు. విద్యా ర్థుల్లో పోటీతత్వం ఉండాలన్నారు.ఈ సదస్సులో జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్,నీట్‌లో విద్యార్థులు ఎదుర్కొనే పలు ఇబ్బందులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.డైరెక్టర్ నున్న సరోజినిదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను సరైన మార్గంలో పెంచాలన్నారు. విలువలతో కూడిన విద్యను పిల్లలకు అందించాలన్నారు. సదస్సులో పలువురు తల్లిదండ్రులు తమ అనుభవాలు పంచుకున్నా రు.కార్యక్ర మంలో ప్రిన్సిపాల్స్ వి.శ్రీహరి, కె.విజ య్‌కుమార్, స్కూల్ ఇన్‌చార్జి ఎం.సునీత, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

పెళ్లయిన ఏడాదికే..యువకుడి ఆత్మహత్య


సాయి సాకేత్‌రెడ్డి (ఫైల్)

అనపర్తి ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి) :పెళ్లయిన ఏడాదికే ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తికి చెందిన తమలంపూడి సాయి సాకేత్‌రెడ్డి (29) కొంతకాలంగా మానసికంగా బాధపడుతున్నాడు. ఇదిలా ఉండగా ఆదివారం పురుగుల మందు తాగాడు. దాన్ని గుర్తించిన బంధువులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.మృతుడి తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు అనపర్తి ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు. కుటుంబీకులు బోరున విలపించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

PLOTS FOR SALE

కాకినాడ సిటీ ఇంద్రపాలెం సెంటర్, రెపూరి సాయిబాబా కొవ్వాడ, చీడిగకు దగ్గరలో పొల్యూషన్ లేని వాతావరణంలో నివాస గృహాల మధ్య 80 అడుగుల రోడ్డుకు చేరువలో గేటెడ్ కమ్యూనిటీ KUDA లేఅవుట్ నందు చ.గజం కేవలం రూ.9999/-లు మాత్రమే. స్వల్ప కాలవ్యవధిలో మీ పెట్టుబడి రెట్టింపు. బ్యాంక్ లోన్. Cell: 96031 94449

AJD:199639

4 Lines
CLASSIFIED
Rs.230/-
Only

ఇసుకలో బండి జారి..
లారీ కిందకు..

● బొబ్బిల్లంకలో యువకుడి మృతి

సీతానగరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. వివరాలివి ... తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిల్లంక వద్ద ఆదివారం జరిగింది. సీతానగరం మండలం చినకొండేపూడికి చెందిన దంతే ప్రసాద్ (26) రాజమహేంద్రవరం రూరల్ మండలంలో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి వస్తుండగా... బొబ్బిల్లంక వద్ద ఇసుక కుప్పలు అడ్డు వచ్చాయి. దీంతో బండి స్కిడ్ అవడంతో అటుగా వస్తున్న లారీ వెనుక చక్రాల కింద పడిపోయాడు. మృతుని తలపై నుంచి లారీ వెళ్లడంతో సంఘటనా స్థలంలోనే ప్రసాద్ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు. ఈయనకు తండ్రి అబ్బులు, తల్లి చిన్నబుల్లి , ముగ్గురు సోదరులు ఉన్నారు.

బంగారుపాప ఉరుసు ఉత్సవాలకు ..
భారీగా పోటెత్తిన భక్తులు


దర్శనానికి లైన్‌లో వేచి ఉన్న భక్తులు

కొత్తపల్లి, ఫిబ్రవరి 9 (ఆంధ్రజోతి): కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం పొన్నాడలో వేంచేసి ఉన్న బషీర్‌బీబీ ఔలియా 70వ (బంగారుపాప) ఉరుసు ఉత్సవాలకు భక్తులు భారీగా పోటెత్తారు. ఉత్సవాల్లో ఆఖరిరోజైన ఆదివారం జిల్లా నలు మూలల నుంచి హిందూ, ముస్లిం భక్తులు భారీగా తరలివచ్చారు. ప్రతి ఏడాది మధ్యా హ్నం మూడు గంటలు దాటిన తర్వాత భక్తులు దర్శనానికి వచ్చేవారు కాదు. కానీ ఈ యేడాది ఉదయం నుంచీ బారులు తీరడం గమనార్హం. సాయంత్రమయ్యే కొద్దీ భక్తుల రద్దీ పెరగడంతో సీఐ జి.శ్రీనివాస్, ఎస్ఐ జి.వెంకటేష్ నేతృత్వంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బందోబస్తును ఏర్పాటు చేశారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో పతకాల పంట

● సత్తా చాటిన ఉమ్మడి జిల్లా క్రీడాకారులు
● 32 బంగారం, 12 రజతం, 8 కాంస్య పతకాలు
● మార్చ్‌ఫాస్ట్‌లో రాష్ట్ర స్థాయిలో ప్రథమం


మాస్టర్ అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులు

కాకినాడ అర్బన్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): అనంతపురం పోలీస్ శిక్షణ కేంద్రం మైదానంలో శని, ఆదివారాల్లో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి చాంపియన్ షిప్‌లో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. 13 జిల్లాల నుంచి మొత్తం 500 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఉమ్మడి జిల్లా నుంచి 29 మంది హాజరై వివిధ పోటీల్లో పతకాలు సాధించారు. 30 నుంచి 90 ఏళ్ల వయస్సు గల క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో 32 బంగారు, 12 రజత, 8 కాంస్య పతకాలు వచ్చాయి.

మార్చ్‌ఫాస్ట్ విభాగంలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. ఈసందర్భంగా క్రీడాకారులను మాస్టర్స్ అథ్లెటిక్స్ సం ఘం ఆదివారం అభినందించింది. సంఘ జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో 52 పతకాలను జిల్లా క్రీడాకారులు సాధించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను డీఎస్‌డీవో బి.శ్రీనివాసకుమార్, అథ్లెటిక్స్ సంఘ కార్యదర్శి బాపిరాజు, పీఈటీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.జార్జి, ఒలింపిక్ సంఘ రాష్ట్ర సీఈవో చుండ్రు గోవిందరాజు, చీఫ్ ప్యాట్రన్ కర్రి బామిరెడ్డి, తదితరులు అభినందించారు.

ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి వ్యాయామోపాధ్యాయుల క్రీడా పోటీలు


రాష్ట్రస్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు

కాకినాడఅర్బన్,ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడాపోటీలు కాకినాడలోని జిల్లా క్రీడామైదానంలో ఆదివారం ఉత్సాహంగా సాగాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన వ్యాయామఉపాధ్యాయులు పలు క్రీడల్లో తమ ప్రతిభను చాటారు. అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, హాకీ, బ్యాడ్మింటన్‌లో పోటీలు నిర్వహించారు. విజేతలకు వ్యాయామ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు బహుమతులు అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు లంకా జార్జి, జిల్లా అధ్యక్షుడు వి.రవిరాజు, లంక గోవిందరాజులు, పప్పుల శ్రీరామచంద్రమూర్తి, నూకరాజు, రవి సుందర్‌కొర్, తదితరులు పాల్గొన్నారు.

20 వరకు రైళ్లు ఆలస్యం

ఇంటర్‌లాకింగ్ పనులే కారణం

సామర్లకోట, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం రైల్వేస్టేషన్ వద్ద జరుగుతున్న ఇంటర్‌లాకింగ్ పనుల వల్ల ఈ నెల 10వ తేదీ నుంచి 20 వరకు సామర్లకోట మీదుగా సికింద్రాబాద్‌కు వెళ్లే కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు 75 నిమిషాల నుంచి 90 నిమిషాల పాటు ఆలస్యంగా నడుస్తాయని రైల్వే పీఆర్‌వో కార్యాలయం నుంచి శనివారం రాత్రి ఆదేశాలు అందాయి. ఈమేరకు సామర్లకోట రైల్వే ఉన్నతాధికారికి అందిన సమాచారాన్ని 'ఆంధ్రజ్యోతి' సేకరించింది. 20834 నెంబరు గల వందే భారత్ (సికింద్రాబాద్ - విశాఖ) మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్ 19,20 తేదీలలో 75 నిమిషాలు ఆలస్యంగా బయలుదేరుతుంది.

ఆర్టీసీ డ్రైవర్‌పై..
ఆటో వాలా దాడి

● పాత కక్షలతోనే ఘటన

కరప, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): పాత కక్షల నేపథ్యంలో ఆర్టీసీడ్రైవర్‌పై ఓ ఆటో వాలా కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపర్చాడు. కరప పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జిల్లా కరప మండలం కూరాడకి చెందిన కేదాసి సూరిబాబు ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన మేడపాటి శ్రీనివాసరావు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు.కాగా ఆదివారం మధ్యాహ్నం సూరిబాబు వేళంగి-జి.బావారం రోడ్డులో వైన్ షాప్ దగ్గర్లో నిలబడి ఫోన్ మాట్లాడుతుండగా, అక్కడకు శ్రీనివాసరావు ఆటోలో వచ్చి కత్తితో సూరిబాబుపై దాడి చేశాడు. దీంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. ఏడాది క్రితం అంబేడ్కర్ జయంతి రోజున భోజనాల వద్ద వీరిద్దరికీ గొడవ జరిగిందని, దాన్ని మనసులో పెట్టుకుని చంపాలనే ఉద్దేశంతో శ్రీనివాసరావు దాడి చేసినట్టు బాధితుడు సూరిబాబు తెలిపారని ఎస్ఐ తోట సునీత చెప్పారు.

కోడి పందాల శిబిరంపై పోలీసుల దాడి

● నలుగురి అరెస్టు

కొవ్వూరు, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): కోడి పందాల శిబిరంపై పోలీసులు దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు ఎస్ఐ కె.జగన్మోహనరావు తెలిపారు. కొవ్వూరు మండలం వాడపల్లిలో ఆదివారం కోడి పందాలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో పట్టణ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.16,800 నగదు, రెండు కోళ్లు, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

అమలాపురంరూరల్, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఈదరపల్లికి చెందిన కడిమి వెంకటసత్యదుర్గారావును ఆదివారం అమలాపురం త్రిరత్న బుద్ధవిహార్‌లో రాష్ట్ర బుద్దిస్ట్ సొసైటీ అధ్యక్షుడు వై.హరిబాబు ఆధ్వర్యంలో సత్కరించారు. కాశి రాంబోధి, మాజీ సర్పంచ్ ములపర్తి సత్యనారాయణ పాల్గొన్నారు.

విశ్వేశ్వరస్వామి ఆలయంలో పూజలు

అంబాజీపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మాచవరం పరిధి కోలివారి అగ్రహారంలో వేంచేసియున్న శ్రీభువనేశ్వరి సమేత విశ్వేశ్వరస్వామివారి కల్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈనెల12న స్వామివారి పుష్పోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు.

రాజశేఖర్ విజయానికి కార్యకర్తలు శ్రమించాలి

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



విలసవిల్లిలో రాజశేఖరాన్ని గెలిపించండని గ్రాడ్యుయేట్లను అభ్యర్థిస్తున్న ఆనందరావు

ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ భారీ మెజారిటీతో విజయం సాధించేలా కూటమి కార్యకర్తలు కృషి చేయాలని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలసవిల్లి, భీమనపల్లి, సన్నవిల్లి, ఉప్పలగుప్తం, గొల్లవిల్లి గ్రామాల్లో కూటమి కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి కూటమి అభ్యర్థికి ఓట్లు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, కూటమి నాయకులు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, గుంటు పణిప్రసాద్, నందులు సత్తిరాజు, నాగిరెడ్డి సత్తిబాబు, కంకటాల రామం, ఆకుల సూర్యనారాయణమూర్తి, ఆకేటి పెద్ద, ఆకుల వెంకటరెడ్డినాయుడు, గంధం బ్రహ్మానందం, సర్పంచ్ చిక్కం జంగమయ్య, రవణం మధు, చీకట్ల ఏసుబాబు, చిక్కం కాసు, సలాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజశేఖర్‌ను గెలిపించాలి

మామిడికుదురు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటువేసి గెలిపించాలని టీడీపీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కొమరాడ గ్రామంలో రాజోలు నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు ఈలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. వర్ధినేని బాబ్జి, కడలి కృష్ణమోహన్, వెంకన్న పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలి

అంబాజీపేట, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర శెట్టిబలిజ, ఇరిగేషన్ కార్పొరేషన్ల డైరెక్టర్లు బొంతు పెదబాబు, శిరిగినీడి వెంకటేశ్వరరావు కోరారు. మాచవరంలో పట్టభద్రుల ఓటర్లను వారు కలిసి ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గ కోకన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు గణపతి వీరరాఘవులు,నాగాబత్తుల వెంకటసుబ్బారావు, పబ్బినీడి రాంబాబు, కొర్లపాటి గోపి, అరిగెల సూరిబాబు, మైపాల తాతాజీ, రవణం రాము, దొమ్మేటి శ్యామ్, రామారావు, కొప్పినీడి ఈశ్వరరావు, అరిగెల బుజ్జి, నేదునూరి రాజకుమార్, నైనాల ప్రభాకర్, మట్టా నాగేంద్ర పాల్గొన్నారు.

ఓటు వేసి గెలిపించాలి

అయినవిల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు ఓటు వేసి గెలిపించాలని టీడీపీ, జనసేన నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పొట్టిలంక, కొండుకుదురు, ఎస్.మూలపొలం, అయినవిల్లి, మడుపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యతా ఓటు రాజశేఖర్‌కు వేయాలని కోరారు. టీడీపీ మండల అధ్యక్షుడు చిట్టూరి శ్రీనివాస్, నాగ జోగివర్మ, కోనే రామకృష్ణారావు, మామిళ్లపల్లి తాతయ్యనాయుడు, జంగా డేవిడ్‌రాజు, ర్యాలి శ్రీనివాస్, మాగాపు వీర్రాజు పాల్గొన్నారు.

వైద్యుల మద్దతు

ఐ.పోలవరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరానికి ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు మద్దతు ప్రకటించారు. ఆదివారం మురమళ్ళ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించి తీర్మానించారు. ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రెల్లు గంగాధరం, సీతారామారావు, కేతా వెంకటేశ్వరరావు, డి.సత్యనారాయణ, ఆకుల సత్తిబాబు, గోకవరపు పెదబాబు, మందా వెంకటేశ్వరరావు, నిశ్శంకుల వెంకటేశ్వరరావు, ఉంగరాల వీరేశ్వరరావు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలుచేయాలి

104ఉద్యోగుల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు సేవ చేస్తూ ప్రభుత్వానికి వారధిగా ఉంటున్న 104 ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం అన్యాయమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు ఆరోపించారు. కొత్తగా అమలులోకి తెచ్చిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్(ఆర్ఎఫ్‌పీ)లో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు జీతభత్యాల విషయంలో ఎటువంటి మార్పు జరగలేదన్నారు. దానికి తోడు శ్లాబ్ విషయంలో స్పష్టత లేకుండా పోయిందన్నారు. సీటీసీ పద్ధతిలో ఉద్యోగులకు జరుగుతున్న నష్టాన్ని ఆయన వివరించారు. అమలాపురం యూటీఎఫ్ హోంలో ఆదివారం 104ఉద్యోగుల సమావేశం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీటీసీ విధానాన్ని రద్దుచేసి ఈపీఎఫ్‌లో యాజమాన్య వాటా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈఎస్ఐను ఆర్ఈఎఫ్‌లో పొందుపరచాలని, 104 ఉద్యోగులందరికీ వెయిటేజ్ మార్కులు ఇచ్చి ప్రభుత్వ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఫుడ్ అలవెన్సు ఇవ్వాలని నినాదాలు చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్, 104 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాంబాబు, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు, రాష్ట్ర కార్యదర్శి ఓం ప్రకాష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వి.శ్రీనివాసరావు మాట్లాడారు.

తండ్రికి తలకొరువి పెట్టిన కుమార్తె



తండ్రి కర్మకాండలు నిర్వహిస్తున్న కూతురు

అంబాజీపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పెంచిన తండ్రి అనారోగ్యంతో మృతిచెందడంతో కుమార్తె తలకొరువు పెట్టి రుణం తీర్చుకుంది. ఇసుకపూడి దాసరివారిపేటకు చెందిన పమ్మి వెంకటేశ్వరరావు 26ఏళ్ల క్రితం అన్నపూర్ణను రెండో పెళ్లి చేసుకున్నాడు. అన్నపూర్ణతో పాటు ఆమె కుమార్తె పద్మను పెంచి పోషించాడు. అనారోగ్యంతో వెంకటేశ్వరరావు శనివారం రాత్రి మృతిచెందాడు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నప్పటికీ పట్టించుకోలేదు. దీంతో స్థానికుల సూచనల మేరకు మారు తండ్రి వెంకటేశ్వరరావుకు కుమార్తెగా ఉన్న పద్మ ఆదివారం కర్మకాండలు నిర్వహించి తలకొరువు పెట్టింది. గతఏడాది తల్లి అన్నపూర్ణ మృతిచెందగా తల్లికి పద్మ అంత్యక్రియలు నిర్వహించింది. దీంతో గ్రామస్థులు పద్మ సేవలను కొనియాడారు.

బాలబాలాజీ దేవస్థానంలో భక్తుల కోలాహలం

మామిడికుదురు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): అప్పనపల్లి బాలబాలాజీ దేవస్థానం ఆదివారం భక్తుల కోలాహలంతో కళకళ్లాడింది. భక్తులు స్వామివారి దర్శనానికి క్యూ కట్టారు. కొత్త, పాత ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతర్వేది కల్యాణోత్సవాల్లో పాల్గొన్న భక్తులు అప్పనపల్లి బాలబాలాజీస్వామిని దర్శించుకుని వెళ్లడం వల్ల ఆదివారం కూడా భక్తుల రద్దీ కొనసాగింది. ఆదివారం ఒక్కరోజు వివిధ ఆర్జిత సేవల టిక్కెట్ల విక్రయాల ద్వారా రూ.2,78,900 ఆదాయం వచ్చిందని, 4300మంది దర్శించుకున్నారని, 2800మంది అన్నప్రసాదం స్వీకరించారని సహాయ కమిషనర్ ఎన్.సత్యనారాయణరాజు తెలిపారు. భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా సహాయకమిషనర్, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారి భారీ మోసం

ఆందోళనకు దిగిన కొనుగోలుదారులు



అమలాపురం జీఎస్సార్ ఫార్చ్యూన్ భవనం వద్ద నిలదీస్తున్న ఫ్లాట్ల కొనుగోలుదారులు

అమలాపురంటౌన్, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి): అమలాపురం విత్తనాలవారి కాల్వగట్టు సమీపంలో జీఎస్సార్ ఫార్చ్యూన్ హైట్స్ పేరిట నిర్మించిన అపార్టుమెంట్‌లో ఫ్లాట్లు కొనుగోలుచేసిన వారికి రిజిస్ట్రేషన్లు చేయకపోవడంతో బాధితులు ఆదివారం ఆందోళనకు దిగారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి చేసిన మోసంతో భాగస్వామిని అడ్డుకుని ఫ్లాట్ల యజమానులు నిలదీశారు. లక్షలాది రూపాయలను బిల్డర్ గుత్తుల శ్రీనివాస్‌కు చెల్లించామని, ఇంత వరకు రిజిస్ట్రేషన్లు చేయించలేదన్నారు. కొంతకాలంగా బిల్డర్ శ్రీనివాస్ పరారీలో ఉండడంతో మరో భాగస్వామి అయిన ఏబీసీ డెవలపర్‌కు చెందిన రామ్‌కుమార్‌ను ప్రశ్నించారు. సొమ్ములు చెల్లించి ఉంటే వెంటనే రిజిస్ట్రేషన్ చేసేవాడినని ఆయన స్పష్టం చేశారు. అపార్టుమెంట్ నిర్మాణ సమయంలో చెప్పినట్టు ఫ్లాట్లలో ఏపనీ సక్రమంగా పూర్తిచేయలేదని శ్రీనివాస్ తీరును తప్పుబట్టారు.న్యాయం చేయాలని ఆందోళనకు దిగారు.

జిల్లా మత్స్యకార సంక్షేమ సమితి కమిటీలో ఇద్దరికి జిల్లా పదవులు

అల్లవరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో మత్స్యకార సంక్షేమ సమితి కమిటీలో అల్లవరం మండలం ఎన్.రామేశ్వరానికి చెందిన అంగాడి శ్రీనును జిల్లా ఉపాధ్యక్షుడిగా అంగాడి ధనుంజయవర్మను జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడిగా నియమిస్తూ పదవీ బాధ్యతలు అప్పగించారు. బాపట్లలో జరిగిన 19వ రాష్ట్ర మత్స్యకార సంక్షేమ సమితి సర్వ సభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ఉమ్మడి మహేష్, గౌరవాధ్యక్షుడు మైల అర్జున్‌కుమార్ ఆధ్వర్యంలో కోనసీమ జిల్లా మత్స్యకార సంక్షేమ సమితి నూతన కమిటీలో ఎన్.రామేశ్వరానికి చెందిన ఇద్దరు మత్స్యకార యువకులకు పదవీ బాధ్యతలు అప్పగించారు.మత్స్యకార సంక్షేమ సమితి అభ్యున్నతికి కృషి చేస్తామని అంగాడి శ్రీను, అంగాడి ధనుంజయవర్మ అన్నారు.

మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు కనీస వేతనం చెల్లించాలి



మెడికల్ రిప్రజెంటేటివ్ జిల్లాశాఖ నూతన కార్యవర్గం

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని రాష్ట్ర నాయకుడు సూరి శంకరరాజు డిమాండ్ చేశారు. అమలాపురం ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఆదివారం వార్షిక సర్వసభ్య సమావేశం వానపల్లి కేశవరావు అధ్యక్షతన నిర్వహించారు. కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తోందని నాయకులు ధ్వజమెత్తారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్ సారథ్యంలో మెడికల్ రిప్రజెంటేటివ్స్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాశాఖ అధ్యక్షుడిగా జీవీ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా వి.కేశవరావు, ఎస్ఎన్వీఎల్ పోలేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కేవీ సంతోష్, ఉప కార్యదర్శులుగా కొర్లపాటి రాజా, పీఎస్ఎస్ ప్రసాద్, కోశాధికారిగా పళ్ల రమేష్‌తో పాటు వర్కింగ్ కమిటీ సభ్యులుగా మావూరి గౌరీనాథ్, దుర్గాప్రసాద్, పి.కొండబాబు, ఎస్ఎస్ సాజిద్, ఆర్.సత్తిబాబు, ఎన్.శ్రీనును ఎన్నుకున్నారు.

చెక్కుల పంపిణీ

యానాం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి మురికివాడల అభివృద్ధి శాఖ (స్లమ్ క్లియరెన్స్ బోర్డు) ఆధ్వర్యంలో ప్రధానమంత్రి అవాజ్‌యోజన (పీఎంఏవై) పథకంలో భాగంగా గృహ నిర్మాణ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో మొదటి, రెండు, మూడో విడతల వారు 62మందికి రూ.58.80లక్షల చెక్కులను ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్‌ఏ మునిస్వామి అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అమలాపురం పట్టణంలో ఎలక్ట్రికల్ న్యూ టవర్ లైన్ వర్క్స్ నిమిత్తం సోమవారం ఉదయం 8నుంచి 11 గంటల వరకు పట్టణంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాంబాబు తెలిపారు. 11కేవీ ముమ్మిడివరం గేటు ఫీడర్ పరిధిలోని ఈదరపల్లి నుంచి ముమ్మిడివరం గేటు సెంటర్ వరకు మెయిన్‌రోడ్డు లైనులో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే బుచ్చిబాబు పుట్టినరోజు వేడుకలు



ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న కూటమి నాయకులు

ముమ్మిడివరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలో ఆదివారం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పుట్టినరోజు వేడుకలను కూటమి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముమ్మిడివరంలోని పార్టీ కార్యాలయంలో అర్ధాని శ్రీనివాసరావు అధ్యక్షతన, చినకొత్తలంలో పెద్దిరెడ్డి గోపాలకృష్ణ అధ్యక్షతన, పలు గ్రామాల్లో బుచ్చిబాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ముమ్మిడివరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, టీడీపీ నాయకుడు దాట్ల పృథ్వీరాజ్‌లు కట్‌చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచారు. పేదలకు నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, దొమ్మేటి రమణకుమార్, సాగి సూరిబాబురాజు, కాకర్లపూడి రాజేష్, చిక్కాల అంజిబాబు, గొల్లపల్లి గోపి, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, యాళ్ల ఉదయ్, వెంట్రు సుధీర్, పిల్లి నాగరాజు, నడింపల్లి శ్రీనివాసరావు, విళ్ల వీరాస్వామినాయుడు, మిమ్మితి చిరంజీవి, దంగేటి శ్రీనివాస్, దూడల స్వామినాయుడు, కురసాల శివబాబు, గాలిదేవర బుల్లి, కాశి లాజర్, తొత్తరమూడి జ్యోతిబాబు, సత్తి నూకరాజు, గోదశి గణేష్, బొంతు నాగరాజు, కాశి రామచంద్రరావు, కురసాల శివ, వాసంశెట్టి అమ్మాజీ, పళ్ల రాజబాబు, చింతలపూడి కొండబాబు, తోలేటి రాంబాబు, బొక్కా ధర్మారావు, గేదెల రఘునాథబాబా పాల్గొన్నారు.

ఐ.పోలవరం, (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు జన్మదిన వేడుకలను కూటమి నాయకులు జరుపుకున్నారు. మురమళ్ళ క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, దాట్ల పృథ్వి, కాకర్లపూడి రాజేష్, సాగిరాజు సూరిబాబురాజు, దాట్ల వర్మ, డి.సత్తిబాబు, పలివెల త్రినాధరావు, గంజా శ్రీను, అద్దంకి శ్రీను, డి.మూర్తి, సవరపు కళ్యాణ్ పాల్గొన్నారు.

రాజశేఖర్‌ను గెలిపించాలి

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న జరిగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కు మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి ఘనవిజయం చేకూర్చాలని కోరుతూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సభ్యుడు హాజీ ముఖ్రం హుస్సేన్ ఆధ్వర్యంలో ఆదివారం అమలాపురం ముస్లింవీధిలోని 12, 13వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట జిల్లా మైనార్టీ అధికార ప్రతినిధి మహ్మద్‌బషీర్, బీజేపీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు సాధిక్, జనసేన ప్రధాన కార్యదర్శి మహ్మద్ మహబూబ్‌షరీఫ్‌పాల్గొన్నారు.

మహిళపై దాడి

మలికిపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): లక్కవరానికి చెందిన 25మంది గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసినట్టు గొల్లపాలేనికిచెందిన మేడిశెట్టి మంగేశ్వరి మలికిపురం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. స్థల వివాదం నేపథ్యంలో ఈ దాడి జరిగింది. వివాదాస్పద స్థలంలో ఫెన్సింగ్, కొబ్బరి మొక్కలు ధ్వంసం చేశారు. కొన్నాళ్ల క్రితం కొనుగోలు చేసిన స్థలాన్ని ఇప్పుడు లక్కవరానికి చెందినవారు తమదని, తనపై దాడికి పాల్పడ్డారని మంగేశ్వరి ఫిర్యాదులో పేర్కొంది. విచారణ చేస్తున్నట్టు ఎస్ఐ పి.సురేష్ తెలిపారు.

సూర్యారాధనలో భక్తజనం

ఉప్పలగుప్తం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): విలసవిల్లి బసవయ్య అగ్రహారంలో జరుగుతున్న నక్షత్ర నవగ్రహపూర్వక మహాసౌర యాగం 11వ రోజు ఆదివారం జరిగిన సూర్యారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆరుద్ర నక్షత్ర పూజలు జరిగాయి. చింతచెట్టుకు పూజతో పాటు గోపూజ జరిగింది. యాగకర్త మున్నంగి రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

కుండలేశ్వరంలో మైదా చేపలు



కాట్రేనికోన, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కుండలేశ్వరం వృద్ధ గౌతమీ గోదావరిలో యువకులు మైదా పిండితో చేపలను వేటాడుతున్నారు. వీరి చేపల వేట పద్ధతిని జనం ఆసక్తిగా తిలకిస్తున్నారు. తాగి పడేసిన కూల్ డ్రింక్స్ బాటిల్స్‌లో మైదాను నింపి తాళ్ళ ద్వారా వాటిని గోదావరిలోకి విసురుతున్నారు. దీనితో క్షణాల్లో చేపలు ఆబాటిళ్ళలో ఇరుక్కుపోతున్నాయి. విషయం తెలుసుకున్న పలువురు యువకులు చేపలను వేటాడేందుకు క్యూ కడుతున్నారు. ఏటిగట్టున వెళ్ళే వాహనాలు సైతం ఈ చేపల వేట చూసేందుకు ఆగిపోతున్నాయి. పెద్దగా ప్రయాస లేకుండా సులభంగా చేపలు దొరకడంతో వేట జోరుగా సాగుతోంది. మైదాకు డిమాండ్ పెరిగింది.

లలిత సహస్రనామ పారాయణానికి బయలుదేరిన మహిళలు

అమలాపురం రూరల్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా వెయ్యి మంది మహిళలతో చేపట్టిన లలితా సామూహిక సహస్రనామ పారాయణానికి అమలాపురం పట్టణ పరిసర ప్రాంతాల నుంచి వందలాది మంది మహిళలు ప్రత్యేక బస్సుల్లో బయలుదేరారు. పేరూరు, గాంధీనగర్, విత్తనాలవారి కాల్వగట్టు సెంటర్, ఎర్రవంతెన, గడియార స్తంభం సెంటర్ నుంచి బయలుదేరిన బస్సులను రాష్ట్రభజరంగ్‌దళ్ నాయకుడు శిరంగు నాయుడు ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. అంతర్వేది ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దిరిశాల బాలాజీ, విశ్వహిందూ పరిషత్ జిల్లాశాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నగర ప్రముఖ్ ఊటుకూరి సాంబయ్య, దూలం బుజ్జి, కురసాల వీరబాబు, జి.విజయలక్ష్మి, ఊటుకూరి మురళీ, కర్రి పార్థసారథి, మద్దింశెట్టి సతీష్, దుర్గావాహిని జిల్లా ప్రముఖ్‌లు గుత్తుల సుగుణ, జి.సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్లను పూర్తిస్థాయిలో ఆధునికీకరించాలి

అమలాపురం టౌన్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కాలంగా మూతబడి ఉన్న రైతుబజార్‌ను తిరిగి ప్రారంభించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సమావేశాలతో పాటు ఎన్నో సమావేశాల్లో ప్రస్తావించినట్టు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ యిళ్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి అచ్చెన్నాయుడు చొరవ తీసుకుని అమలాపురం రైతు బజార్‌ను పునఃప్రారంభించడం అభినందనీయమన్నారు. **రైతుబజార్‌లో ఆదివారం ఆయన కూరగాయలు కొనుగోలు చేశారు. బజార్లను ఆధునికీకరించాలన్నారు.**

18న మహాకుంభ మేళాకు ప్రత్యేక బస్సులు

అమలాపురం రూరల్, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మహా కుంభమేళాకు వెళ్లే భక్తుల కోసం ఈనెల18న ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్టు అమలాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి తెలిపారు. 18వతేదీ మధ్యాహ్నం 12గంటలకు అమలాపురం డిపో నుంచి బస్సులు బయలుదేరతాయని, ఎనిమిది రోజుల యాత్రలో భాగంగా భువనేశ్వర్, పూరీ, కోణార్క్, ప్రయాగ్‌రాజ్, కుంభమేళా, వారణాశి, అయోధ్య, గయ, బుద్ధగయ, అరసవిల్లి, శ్రీకూర్మం, త్రివేణి సంగమస్థానం, విశ్వనాథ దర్శనం జరుగుతుందన్నారు. ప్రయాగ్‌రాజ్, కాశీ క్షేత్రాల్లో ఒకరోజు బస ఉంటుందన్నారు. ఒక్కొక్కరికి రూ.10,800 చొప్పున టిక్కెట్ ధర నిర్ణయించామని, ప్రయాణికులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి అల్పాహారం ఉంటుందన్నారు. టిక్కెట్ల రిజర్వేషన్ల కోసం అసిస్టెంట్ మేనేజర్ సెల్ 7013868687, రిజర్వేషన్ కౌంటర్ సెల్ 9959225576ను సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

వైభవంగా సీతారామస్వామి ప్రతిష్ఠా మహోత్సవాలు

అయినవిల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): క్రాపపాలెం గ్రామంలో నూతనంగా పునః నిర్మించిన శ్రీహనుమత్ సీతా, లక్ష్మణ, భరత, శత్రుఘ్న, వశిష్ఠ పరివార సమేత విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో భాగంగా రెండో రోజు ఆదివారం శ్రీమాన్ సుదర్శనం వెంకటజనార్ధనాచార్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, నవకలశారాధన, చతుర్థశ కలశారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, పంచగవ్యాదివాసం, క్షీరాదివాసం, జలాదివాసం, అగ్నిమథనము, షట్కుండ ప్రణయనమ్, కుంకుమపూజ, పంచగవ్యాదివాసం తదితర పూజాదికాలను నిర్వహించారు. స్వామివారి ఊరేగింపు, గ్రామోత్సవం జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిద్ధివినాయక ఆలయానికి పోటెత్తిన భక్తులు

అయినవిల్లి, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మాఘమాసం ఆదివారం పెన్నుల పంపిణీ పురస్కరించుకుని అయినవిల్లి శ్రీసిద్ధివినాయక ఆలయానికి భక్తులు పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చిస్వామివారిని దర్శించుకున్నారు. క్యూలైన్లు, ఆలయ మండపాలు భక్తులతో కిక్కిరిశాయి. ఆదివారం సెలవు కావడంతో అధిక సంఖ్యలో విద్యార్థులు విఘ్నేశ్వరస్వామి వారి కలముల కోసం తరలివచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

కుంభామేళా జలములతో శోభాయాత్ర

పి.గన్నవరం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): గరుడ వేగా టీమ్ ఆధ్వర్యంలో కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమం నుంచి కలశాలతో జలాలు సేకరించారు. పి.గన్నవరంలో కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. వైనతేయ గోదావరి నదీ తీరం పట్టాభి రామస్వామి ఆలయం నుంచి గ్రామ పుర వీధుల్లో గ్రామదేవత తాటమ్మతల్లి, శివాలయం మీదుగా కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో చిన్నారులు, మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రామాలయం వద్ద జలాలను భక్తులపై చల్లారు. గోదావరికి హారతి ఇచ్చారు. గరుడవేగ టీమ్‌సభ్యులు పాల్గొన్నారు.

27ఏళ్ల తర్వాత బీజేపీ విజయంపై హర్షం

పి.గన్నవరం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ పీఠాన్ని 27ఏళ్ల తరువాత కైవసం చేసుకోవడం హర్షణీయమని బీజేపీ సీనియర్ నాయకులు చెరుకూరి గోపాలకృష్ణ అభిప్రాయపడ్డారు. ఢిల్లీలో బీజేపీ విజయంపై బీజేపీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేసి అనంతరం మాట్లాడారు. ప్రధాని మోడీ నాయకత్వాన్ని, అభివృద్ధి, సంక్షేమాన్ని దేశ ప్రజలు ఆహ్వానిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. యు.వెంకటరామరాజు, పితాని వెంకటేశ్వరరావు, తిక్కా సత్తిబాబు, మట్టపర్తి వెంకటనారాయణ, కొమ్మన వెంకటేశ్వరావు, మోకా ప్రసాద్, ఐ.మల్లేశ్వరావు, చాగంగి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

యాచకుడికి గాయం

అంతర్వేది, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల్లో శనివారం అర్ధరాత్రి యాచకుడు తలకు తీవ్ర గాయమై రక్తస్రావంతో పడి ఉన్నాడు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పలువురు భక్తులు వైద్యులు, పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యాచకుడికి డాక్టర్ యూనస్ ప్రథమ చికిత్స అందించారు. అనంతరం రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కాకినాడ తరలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. యాచకులంతా మాట్లాడుకునేటప్పుడు చిన్న ఘర్షణ పడి జారిపడడంతో వారిలో ఒకరికి తలకు గాయమైనట్లు స్థానికులు చెబుతున్నారు.

ఘనంగా బళ్ల పూజలు

ముమ్మిడివరం, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): ముమ్మిడివరం మండలం అన్నంపల్లిలో రజక సంఘం ఆధ్వర్యంలో రజకులు ఆదివారం బళ్ల పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఊరేగింపుగా బయలుదేరి తమ కుల దైవమైన బియమ్మ తల్లి, సత్తెమ్మతల్లి దేవతలకు నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. భారీఎత్తున బాణసంచా కాల్చి డప్పులు, వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిగింది. అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో రజకుల సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం రజకుల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలని కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



అల్లవరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): కొమరగిరిపట్నం న్యాపతి సుబ్బారావు పంతులు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 1977-78 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వేడుకగా జరిగింది. తమకు చదువులందించిన విద్యా నిలయంలో గత స్మృతులతో పూర్వ విద్యార్థులు ఆనందంగా గడిపారు. చెలిమితోట స్నేహబంధం కథా రచయిత్రి శిరంగు సుబ్బలక్ష్మిని కవి పి.శివనాగరాజును మాజీ విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి తాళ్ల సత్యనారాయణమూర్తి ఘనంగా సన్మానించారు. రెవెన్యూ ఓఎస్డీ తిరుకోటి గంగాధర్, అంబాజీపేట తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, కడలి త్రిమూర్తులు(బోసు), పూర్వ విద్యార్థులుపాల్గొన్నారు.

కాపు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ

రాజోలు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడి కాపు విద్యార్థులకు కృష్ణదేవరాయ ఎయిడ్ ఫర్ పూర్ అండర్ ప్రివిలైజ్డ్ గుంటూరుకు చెందిన తులసీ సీడ్స్ అధినేత తులసి రామచంద్రప్రభు ఆదివారం స్కాలర్‌షిప్‌లు అందజేశారు. శివకోడులో శ్రీమంగెన గంగయ్య తెలగా కల్యాణ మండపంలో రాజోలు తాలూకా తెలగా ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిండి నాగవరప్రసాద్ అధ్యక్షతన స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. 244మంది విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలను తెలగ ఉద్యోగులు, తులసి రామచంద్రప్రభు సంయుక్తంగా రూ.12లక్షలను పంపిణీ చేశారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, ఎంపీపీ మేడిచర్ల వెంకటసత్యవాణి, సర్పంచ్‌లు అడబాల తాతకాపు, యెనుముల నాగు, గిడుగు నారాయణప్రసాద్, నీటి సంఘం అధ్యక్షుడు పినిశెట్టి బుజ్జి, కొణతం శ్రీనివాస్, ఉండపల్లి గిరిబాబు, యెరుబండి సత్యనారాయణ, రాజోలు తాలూకా ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చవటపల్లి బాలనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి పోటెత్తిన భక్తులు

అంతర్వేది, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా మాఘమాస ఆదివారం పురస్కరించుకుని భక్తులు వేకువజాము నుంచి పుణ్యస్నానాలు ఆచరించారు. సాధారణ దర్శనం, స్పెషల్ దర్శనం క్యూలైన్లు భక్తులతో కిక్కిరిశాయి. స్వామివారి ఆలయం, పుణ్యక్షేత్ర పురవీధుల్లో భక్తులు, పర్యాటకుల సందడి నెలకొంది. అంతర్వేది తీర్థంలో యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన జెయింట్ వీల్, కొలంబస్, బ్రేక్‌డ్యాన్స్, పిల్లల కోసం ఏర్పాటుచేసిన మరికొన్ని వినూత్న ప్రదర్శనలు భక్తులు, పర్యాటకులను ఆకట్టుకున్నాయి.

వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా గిరిజా



ఉప్పలగుప్తం, ఫిబ్రవరి9(ఆంధ్రజ్యోతి):బీఆర్‌అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైసీపీ మహిళా అధ్యక్షురాలిగా సన్నవిల్లికి చెందిన ఎంపీటీసీ వంగా గిరిజానాగకుమారి నియమితులయ్యారు. పలువురు నాయకులు, అభిమానులు ఆమెను కలిసి అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ముమ్మిడివరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం అన్నంపల్లి అంబేడ్కర్ విగ్రహం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. యానాం నుంచి మోటారు సైకిల్‌పై ముగ్గురు యువకులు వెళ్తూ ఎదురుగా వస్తున్న వ్యాన్‌ను తప్పించబోయి రోడ్డు పక్కన రైలింగ్‌ను ఢీకొట్టారు. ఈప్రమాదంలో కాట్రేనికోన మండలం పల్లంకుర్రు శివారు ఐ చెరువుకు చెందిన బూల చింటూ(18) అక్కడికక్కడే మృతిచెందాడు. మరో ఇద్దరు యువకులు పల్లంకుర్రుకు చెందిన పులపుకురి సన్ని, వడ్డి కిరణ్ తీవ్రంగా గాయపడగా 108లో అమలాపురం ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ డి.జ్వాలాసాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

న్యాయవాదిపై పెట్టిన అక్రమ కేసును రద్దు చేయాలి

ముమ్మిడివరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఒక సివిల్ కేసులో న్యాయవాది బందా సుబ్రహ్మణ్యేశ్వరరావుపై ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ పెట్టి అక్రమ కేసును రద్దు చేయాలని ఆంధ్రా లాయర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆంధ్రా లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ రాజారామ్, ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ ముమ్మిడివరంలోని మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. సొంత ప్రయోజనాల కోసం న్యాయవాదులపై అధికార దుర్వినియోగ చర్యలకు పాల్పడితే న్యాయవాదుల సంఘం ఉపేక్షించేది లేదన్నారు. దీనిపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దర్యాప్తుకు ఆదేశించి ఎస్ఐపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాది సుబ్రహ్మణ్యేశ్వరరావుపై నమోదు చేసిన కేసు నుంచి పేరును తొలగించాలని వారు కోరారు. న్యాయవాదులపై కొన్ని ప్రాంతాల్లో అక్రమ కేసులు బనాయిస్తున్న పోలీసు అధికారులపై ఉన్నతాధికారులు దృష్టిపెట్టి చర్యలు చేపట్టకపోతే పోలీసులు, న్యాయవాదులకు మధ్య సమన్వయం లోపించే ప్రమాదం ఉందన్నారు. డీజీపీని కలిసి సుబ్రహ్మణ్యేశ్వరరావుపై పెట్టిన అక్రమ కేసుపై వివరిస్తామన్నారు.

బీజేపీ సంబరాలు

మలికిపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల మలికిపురం మండల బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. నరేంద్ర మోదీ సంక్షేమ, అభివృద్ధి వల్లే ఢిల్లీతో పాటు వివిధ రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని వక్తలు పేర్కొన్నారు. బీజేపీ అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఎంఏ వేమా, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, ఎఫ్‌సీఐ డైరెక్టర్ దొడ్డా నాగబాబు, మాలే శ్రీనివాస్‌నగేష్, మేడిచర్ల చాణక్య, అడబాల రాంబాబు, కె.కనకేశ్వరరావు, జక్కంపూడి శ్రీదేవి, పిండి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఘనంగా రాజరాజేశ్వర స్వామి కల్యాణం

యానాం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): యానాం శివాలయంలో వేంచేసి ఉన్న రాజరాజేశ్వరీ సమేత రాజరాజేశ్వరస్వామి కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవదారులుగా ఉన్న రాజామన్యం కనకయ్య జమీందార్ కుమారుడు ఫణికుమార్ దంపతులు కల్యాణాన్ని నిర్వహించారు. పుదుచ్చేరి ప్రభుత్వం తరపున యానాం పరిపాలనాధికారి మునిస్వామి స్వామివారికి సువర్ణ యజ్ఞోపవీతం, ముత్యాల తలంబ్రాలు, సువర్ణమంగళ సూత్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు మానేపల్లి శివయ్య నేతృత్వంలో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని అతిథులు ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వాహక అధికారి ఖండవల్లి రామకృష్ణ పాల్గొన్నారు.



వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో అష్టోత్తర పూజల్లో పాల్గొన్న భక్తులు

వాడపల్లి ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఆత్రేయపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తజనం అష్టోత్తర పూజలు, నిత్య కల్యాణాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.5,89,670 వచ్చినట్టు ఉపకమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు గోప్రదక్షిణ చేశారు. ఆలయంలో నిర్మిస్తున్న వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి హైదరాబాద్‌లోని నిజాంపేటకు చెందిన జంగా గౌతమ్ కుటుంబ సభ్యులు రూ.80వేలు విరాళం ఇచ్చారు. దాతలకు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

సత్తెమ్మతల్లికి ఎమ్మెల్యే బండారు పూజలు



వాడపాలెంలో సత్తెమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): వాడపాలెంలోనున్న సత్తెమ్మతల్లి అమ్మవారి జాతరను వైభవంగా జరుపుతున్నారు. ఆదివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తదితరులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పామర్రు హైస్కూల్ పదో తరగతి పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కె.గంగవరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పామర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఉదయం వారంతా పాఠశాలకు చేరుకుని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులను స్నేహితులకు పరిచయం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలిసి భోజనాలు చేసి కొంతసేపు ఉల్లాసంగా గడిపారు. పూర్వ విద్యార్థుల కలయికకు కారణమైన స్నేహితులను అభినందించారు. అనంతరం వారంతా గ్రూప్ ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎ.వీర వెంకయ్య చౌదరి, ఎ.సూర్యప్రభ, డి.సత్యనారాయణ, వర్ధన, ఎస్.సూర్యప్రకాశరావు, ఎం.మాణిక్యాంబ తదితరులు పాల్గొన్నారు.

'నూకరాజు కుటుంబాన్ని ఆదుకుంటా'

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): దివంగత విలేకరి నూకరాజు కుటుంబాన్ని ఆదుకుంటానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఆదివారం రామచంద్రపురంలో వారి కుటుంబాన్ని మంత్రి పరామర్శించారు. అతని భార్యకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గతంలో జర్నలిస్టు సంఘాలు రూ.77 వేలు, మంత్రి సుభాష్ రూ.40వేలు ఆర్థికసాయం అందించారు. వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు మిగిలిన విలేకరులు ముందుకు రావడం అభినందనీయమన్నారు.



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సుభాష్

బాక్సింగ్ క్రీడాకారుడికి మంత్రి సుభాష్ అభినందన



విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి సుభాష్

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): వ్యాకో 4వ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబర్చిన ద్రాక్షారామకు చెందిన విద్యార్థిని ఆదివారం మంత్రి సుభాష్ అభినందించారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన పోటీలలో విద్యార్థి యాళ్ల సురేష్‌కుమార్ క్రియేటివ్ ఫామ్ అండర్ 37 కిలోల విభాగంలో బంగారు పతకం, లైట్ కాంటాక్ట్ విభాగంలో రెండు రజిత పతకాలు సాధించాడు. తన తండ్రి అంజిబాబుతో కలసి ఆదివారం మంత్రిని కలవగా విద్యార్థిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో మాస్టర్ బీకే రత్నం తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

ద్రాక్షారామ, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): రామచంద్రపురం మండలం కుందాలమ్మ చెరువులో ధనలక్ష్మి అమ్మవారిని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దర్శించుకుకుని పూజలు జరిపారు. ఆదివారం ధనలక్ష్మీ అమ్మవారికి పెట్టు మహోత్సవం జరిగింది. కుడుపూడి వారి వంశస్థుల ఆడపడుచుగా పూజలు అందుకుంటున్న ధనలక్ష్మి అమ్మవారికి సారె, చీరలతో గ్రామోత్సవం నిర్వహించారు. మొక్కుబడులు చెల్లించి నివేదన చేశారు. కార్యక్రమంలో కుడుపూడి వంశీకులతో పాటు వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్‌కుమారి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ తోటకు స్వాగతం పలుకుతున్న నిర్మాణ కమిటీ

లారీ యూనియన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

మండపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): విఘ్నేశ్వర లారీ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక ద్వారపూడి లారీ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఉమ్మడి జిల్లాకు చెందిన 25 లారీ యూనియన్‌లకు సంబంధించిన యూనియన్‌లలో 18 సంఘాలు హాజరై జిల్లా నూతన అధ్యక్షుడిగా కాకినాడకు చెందిన దుగ్గిన నాగరాజును ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా దవులూరి ఈశ్వరరావు, నల్లమిల్లి వెంకటరెడ్డి, నందం సత్యనారాయణ, నియమితులయ్యారు. ద్వారపూడి లారీ యూనియన్ అధ్యక్షుడు చిక్కాల శ్రీను అధ్యక్షత జరిగిన సమావేశంలో కార్యవర్గం ఎన్నిక జరి గింది. కాకినాడ, రాజమహేంద్రవరం, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల లారీ యూనియన్ సంఘాల సభ్యులు హాజరయ్యారు. నూతన అధ్యక్షుడిగా నాగరాజు(బాబ్జి), సెక్రటరీగా వాకపల్లి స్వామి నాయుడు, ట్రెజరర్‌గా చిట్టి బాబురాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిగిరెడ్డి రవి, జిల్లా ఉపాధ్యక్షుడిగా దుర్గారావు, జాయింట్ సెక్రటరీగా వేటుకూరి సూర్యనారాయణరాజు, కన్నెడి నానాజీ తదితరులు ఎన్నికయ్యారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు

మండపేట

కొత్తపేట • మండపేట • రామచంద్రపురం





గోపాలపురం-గన్నవరం కాలువ ఇరువైపులా చెట్టుకొమ్మలతో మూసుకుపోయిన దృశ్యం. పక్క చిత్రంలో గోపాలపురం లాకుల వద్ద కోతకు గురవుతున్న కాలువగట్టు

చెట్టుకొమ్మలతో మూసుకుపోతున్న పంట కాలువలు

• ఆందోళనలో శివారు భూముల రైతులు • వ్యర్థాలు, తూడు తొలగించాలని అధికారులకు వినతి

రావులపాలెం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): లక్షలాది హెక్టార్ల పంట పొలాలకు సాగునీరు అందించే ప్రధాన పంట కాలువలు చెట్టుకొమ్మలు, తూడు, వ్యర్థాలతో మూసుకుపోవడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. వాటివల్ల శివారు భూములకు సాగునీరు సక్రమంగా అందుతుందా అన్న సందేహాలు రైతులు వ్యక్తం చేస్తున్నారు. బొబ్బర్లంక బ్యారేజీ వద్ద నుంచి మూడు ప్రధాన పంటకాలువలు రావులపాలెం మండలం మీదుగా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని శివారు పంట పొలాలకు సాగునీరు అందించాల్సి ఉంది. ప్రధాన పంట కాలువగట్టు వెంబడి ఉన్న వృక్షాలు, చెట్టు కొమ్మలు కాలువలోకి ఒంగి పోయి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వ్యర్థాల వల్ల సాగునీరు దిగువ ప్రాంతాలకు వెళ్లకుండా అవరోధం కల్పిస్తున్నాయి. రావులపాలెం, రావులపాడు, గోపాలపురం మీదుగా వెళ్లే ప్రధాన పంట కాలువల్లో ఈ సమస్య తలెత్తుతోంది. కాలువలకు నీటిని విడుదల చేసే సమయంలో నీటి ప్రవాహాన్ని అవి అడ్డుకోవడంతో గోపాలపురం లాకుల వద్ద కాలువగట్టు కోతకు గురవుతోంది. దాళ్వా సీజన్‌లో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు సూచిస్తున్నారు. కాలువల్లో సాగునీరు అడ్డుకునే వృక్షాలు, తూడు తొలగించాలని రైతులు కోరుతున్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ల

రాజశేఖరం గెలుపునకు కృషి చేయాలి


మండపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరంను గెలిపిద్దామని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పిలుపునిచ్చారు. టీడీపీ కార్యాలయంలో ఆదివారం జరిగిన మండపేట అర్బన్‌కు సంబంధించి వార్డు ఇన్‌చార్జిలు, బీఎల్‌వోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



అథ్లెటిక్ పోటీల్లో రజత పతకం సాధించిన అబ్బులు

అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ

ఆలమూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా పోలీసు ట్రైనింగ్ కళాశాల క్రీడా ప్రాంగణంలో 7న నిర్వహించిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ పోటీల్లో కలవచర్ల గ్రామానికి చెందిన వీఆర్వో తాతపూడి అబ్బులు 45ఏళ్ల పైబడిన షాట్‌పుట్ విభాగంలో రజత పతకం సాధించడంతో పాటు హేమర్ త్రోలో కాంస్య పతకం సాధించారు. పతకాలు సాధించిన అబ్బులును విశ్రాంత డీఎస్పీ డీవీకే రాజశేఖామణి, ఏపీ మాస్టర్స్ అసోసియేషన్ చైర్మన్ ఎస్.వైరామప్రసాద్, ఉపాధ్యక్షుడు బి.కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి ఎం.బాపిరాజు, జెఎన్ఎస్ గోపాలకృష్ణ, ఎం.వెంకటరాజు తదితరులు అభినందించారు.



ఉచిత కేన్సర్ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఉచిత కేన్సర్ వైద్య శిబిరం

రావులపాలెం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): రావులపాలెం ఆర్యవైశ్య సంఘ భవనంలో వాసవీ మహాత్మాగాంధీ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు చిలుపూరి సతీష్‌రాజు ప్రారంభించారు. రాజమహేంద్రవరానికి చెందిన చంద్రకళా సూపర్ స్పెషాల్టీ కేన్సర్ ఆసుపత్రి వైద్యులు విశ్వనాథ్ పట్నాల పాల్గొని వైద్య సేవలందించడంతో పాటు పలు పరీక్షలు నిర్వహించి 18 మందికి స్కానింగ్ పరీక్షలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు మోటమర్రి సూరిబాబు, కార్యదర్శి కంకటాల హరినాద్, మన్యం పర్వత వర్ధనరావు, మండవల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి పోటెత్తిన భక్తులు

అంతర్వేది, ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా మాఘమాస ఆదివారం పురస్కరించుకుని భక్తులు వేకువజాము నుంచి పుణ్యస్నానాలు ఆచరించారు. సాధారణ దర్శనం, స్పెషల్ దర్శనం క్యూలైన్లు భక్తులతో కిక్కిరిశాయి. స్వామివారి ఆలయం, పుణ్యక్షేత్ర పురవీధుల్లో భక్తులు, పర్యాటకుల సందడి నెలకొంది. అంతర్వేది తీరంలో యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన జెయింట్ వీల్, కొలంబస్, బ్రేక్‌డ్యాన్స్, పిల్లల కోసం ఏర్పాటు చేసిన మరికొన్ని వినూత్న ప్రదర్శనలు భక్తులు, పర్యాటకులను ఆకట్టుకున్నాయి.

విద్యార్థులు చదువుపైనే దృష్టిపెట్టాలి



మాట్లాడుతున్న జేడీ లక్ష్మీనారాయణ

మండపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ అన్నారు. మండపేటలో ఎంపీఎస్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రాత్రి పాఠశాల కరస్పాండెంట్ వల్లూరి చిన్నారావు అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవానికి ఆయనతోపాటు, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, జనసేన నియోజకవర్గ ఇన్‌చారి వేగుళ్ల లీలాకృష్ణ హాజరయ్యారు. కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రయాగ్‌రాజ్‌లో 40కోట్ల మంది స్నానాలు చేశారన్నారు. విద్యార్థులు స్వామి వివేకానంద, అబ్దుల్‌కలాంలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వల్లూరి పార్థసారధి కృషిని ఆయన ప్రశంసించారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు చదువుతోపాటు సంస్కారం నేర్పాలని కోరారు. మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో రాణించాలని కోరారు. మరో అతిథి జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వేగుళ్ల లీలాకృష్ణ మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఎంపీఎస్ విద్యా సంస్థల యాజమాన్యాన్ని ప్రశంసించారు. కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు. ఈ పోటీల్లో విజేతలకు జేడీ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే వేగుళ్ల తదితరులు బహుమతులు అందించారు. ముఖ్య అతిథులను పాఠశాల యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

యువతను పారిశ్రామికవేత్తలుగా చేయటమే లక్ష్యం



చిన్నతరహా పరిశ్రమను ప్రారంభిస్తున్న మంత్రి సుభాష్, ఎమ్మెల్యే వేగుళ్ల తదితరులు

మండపేట, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): యువతను పారిశ్రామికవేత్తలుగా చేసేందుకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. రామచంద్రపురం రోడ్డులో ఏర్పాటు చేసిన సీలింగ్ పరికరాల తయారీ పరిశ్రమను మంత్రితో పాటు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్, వైసీపీ నేత వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, మండపేట సహకార సంఘ అధ్యక్షుడు కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.



సైన్సు ప్రదర్శన విజేతలతో ముఖ్య అతిథులు, సైన్సు ఫౌండేషన్ ప్రతినిధులు

సైన్సు ప్రదర్శనలో ఆకట్టుకున్న ప్రాజెక్టులు

రామచంద్రపురం(ద్రాక్షారామ), ఫిబ్రవరి 9 (ఆంధ్రజ్యోతి): శాస్త్రీయ దృక్పథం పెంపుదల కు సైన్సు ప్రదర్శనలు దోహదం చేస్తాయని రేవతి సైన్సు ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ సి.కవిత అన్నారు. ఆదివారం అంతర్జాతీయ, మహిళలు, బాలికల సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని రేవతి సైన్సు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సైన్సు ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను ఏజీపీ ఎల్.పద్మకమలకుమారి ప్రారంభించారు. సైన్సు ప్రదర్శనలో సుమారు 150 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ప్రదర్శించిన ప్రాజెక్టుల నుంచి జూనియర్స్ విభాగంలో ప్రథమస్థానం కె.దేవినికిత(గీతం స్కూల్, కాకినాడ), ద్వితీయస్థానం సీహెచ్‌దేవిమంగ (ప్రతిభా విద్యానికేతన్ సామర్లకోట), తృతీయస్థానం, కె.రిషిత షాలిని(గీతం స్కూల్ కాకినాడ), సీనియర్స్ విభాగంలో ప్రథమస్థానం బి.లక్ష్మీ(ఎంఎస్ఎన్ స్కూల్ కాకినాడ), ద్వితీయస్థానం శ్రావ్య జ్యోతిక(రాజీవ్‌కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, పెద్దాపురం), తృతీయస్థానం సీహెచ్ దీపాంజలి(ప్రతిభ విద్యానికేతన్ సామర్లకోట)లకు డాక్టర్ చెలికాని రామారావు, ఐవీరావు, జిల్లా సైన్సు అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, గూడుపు వసంతకుమార్, డాక్టర్ రవికుమార్, రామానుజన్ గణిత అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ కెవీవీ సత్యనారాయణ, రేవతి సైన్సు ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకృష్ణసాయి, బుద్దా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రావులపాలెం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. దేవరపల్లిలో ఆయన కూటమి శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరుడిని మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ నెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు మొదటి ప్రాధాన్య ఓటు వేసి గెలిపించాలని కూటమి శ్రేణులు ప్రచారం జరిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దేవరపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

పేకాట శిబిరంపై పోలీసుల దాడులు

ఆత్రేయపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాడిపూడి గ్రామంలో పోలీసులు పేకాట శిబిరంపై దాడులు చేశారు. ఈ శిబిరంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.30,800 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పెద్దిరాజు తెలిపారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.



ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు

ఘనంగా వెంకన్న చక్రస్నానం, శ్రీ పుష్పోత్సవం

కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): అంగరలోనున్న వైభవ వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం చక్రస్నానం, శ్రీపుష్పోత్సవం జరిగింది. స్వామివారి దశమ బ్రహోత్సవాల్లో భాగంగా ఆఖరి రోజు ఆదివారం ఉదయం కొట్నాల ఉత్సవం, వసంతోత్సవం, మహా పూర్ణాహుతి, చక్రస్నానం, సాయంత్రం పుష్పోత్సవ గోవింద వినోద ద్వాదశ ప్రదక్షిణలు జరిపారు. అనంతరం స్వామివారి పుష్పోత్సవ పూజలను ఆలయ అర్చకులు కె.బాలబాలాజి ఆచార్యులు ఆధ్వర్యంలో పలువురు పండితులు వేద మంత్రాల మధ్య జరిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఊంజల్ సేవతో ముగిసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. కార్యక్రమంలో అంగర, పడమర ఖండ్రిక గ్రామస్తులతోపాటు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారిని స్నానానికి తీసుకెళుతున్న భక్తులు

వైభవంగా అమ్మవారి జాతర

కపిలేశ్వరపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): అంగరలోనున్న మధ్యాహ్నపు అమ్మవారి జాతర ఆదివారం వైభవంగా జరిగింది. కమ్మవారి ఆరాధ్య దైవమైన మధ్యాహ్నపు అమ్మవారిని గద్దెదింపి కపిలేశ్వరపురం గౌతమి గోదావరి నదిలో స్నానమాచరింపచేసి బాజా భజంత్రీలు, విచిత్ర వేషాలు, బాణసంచా కాల్పుల మధ్య గ్రామంలో ఊరేగించారు. సాయంత్రం సంబరం అనంతరం అమ్మవారిని ఆలయంలో నెలకొల్పినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, కమ్మ సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలి కేశవస్వామి ఆలయంలో భక్తుల సందడి

ఆత్రేయపురం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): ర్యాలి జగన్మోహిని కేశవస్వామి ఆలయంలో ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. స్వామివారి అన్నదాన పథకానికి చెన్నైకి చెందిన కేశవ్‌ప్రభు రూ.25,116, రాజమహేంద్రవరానికి చెందిన వెత్సా సత్యకిశోర్ రూ.10,116, గుంటూరుకు చెందిన గ్రంధి నాగార్జున్ రూ.10,116 విరాళాలు ఇచ్చారు. దాతలకు ఆలయ ఈవో బీహెచ్వీ రమణమూర్తి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

ఘనంగా మాఘ ఆదివారం పూజలు

రాయవరం, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): వెదురుపాక విజయదుర్గా పీఠంలో మాఘ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు చేశారు. పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వేద పండితుడు చిమలకొండ వీరావధాని సూర్యుడికి సౌర హోమం జరిపారు. పీఠం అర్చకుడు కెఎస్‌డీవైఎన్ ప్రసాద్ సూర్య నమస్కారాలు, పారాయణం, హారతులు, అర్చనలు జరిపారు. కార్యక్రమంలో విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్య వెంకట కామేశ్వరి, బలిజేపల్లి రమ, పెదపాటి సత్యకనకదుర్గ, పీఠం పీఆర్వో బాబి, పలువురు భక్తులు పాల్గొన్నారు.



నర్సిపూడిలో కోదండరామస్వామి విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

కోదండ రామస్వామి విగ్రహాలకు గ్రామోత్సవం

ఆలమూరు, ఫిబ్రవరి 9(ఆంధ్రజ్యోతి): నర్సిపూడిలో నిర్మించిన శ్రీకోదండ రామవస్వామి విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా ఆదివారం ఆయా విగ్రహాలను కడియం, ఆలమూరు మండలాల్లో గ్రామోత్సవం నిర్వహించారు. దుళ్ల, మడికి, గాంధీనగరం, చెముడులంక, చొప్పెళ్ల తదితర గ్రామాల్లో విగ్రహాలను ట్రాక్టరుపై ఉంచి గ్రామోత్సవం జరిపారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు కానుకలు సమర్పించారు. ఈ నెల 15న విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని, 13వ తేదీ నుంచి పూజాది హోమ క్రతువులు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ డి.స్వామినాయుడు తెలిపారు.